# తల్లుల చెంతకు లక్నవరం..



- జంపన్న వాగులోకి నీటి విడుదల
- వాగు వద్ద బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు..
- హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు

**అక్షర దర్బార్, మేడారం :** సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని అధికారులు సోమవారం గోవింద రావుపేట మండలంలోని లక్నవరం సరస్సు నుంచి నీటిని జంపన్న వాగులోకి విడుదల చేశారు. ఈనెల 21 నుంచి 24 వరకు మేడారంలో జాతర మహా వైభవంగా జరగనున్న విషయం తెలిసిందే. రాష్ట్ర పండుగైన ఈ జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. భక్తులు తమ ఇలవేల్పులైన సమ్మక్క సారలమ్మ లకు ముందస్తు మొక్కులను చెల్లిస్తున్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లో మేడారంలో భక్తులు పోటెత్తుతున్నారు. అమ్మవార్లను దర్శనం చేసుకోవడానికి ముందు భక్తులు మేడారంలో జంపన్న వాగు వద్ద స్నానం ఆచరిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం లక్నవరం సరస్సు నుంచి జంపన్న వాగులోకి నీటిని విడుదల చేస్తోంది .ఇందులో భాగంగా సోమవారం మధ్యాహ్నం ఇరిగేషన్ అధికారులు లక్నవరం నీటిని జంపన్న వాగులోకి విడుదల చేశారు. దీంతో భక్తులకు జంపన్న వాగులో నీరు అందుబాటులోకి రానుంది. మేడారం పరిసరాల్లో జంపన్న వాగు వద్ద భక్తులు స్నానం చేసేందుకు బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం వాగులో నీరు లేనందున భక్తులు ఈ ట్యాప్స్ వద్ద స్నానం చేసి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఈనెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసై మేడారం వస్తున్నట్లు మంత్రి సీతక్క ఆదివారం ప్రకటించారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కూడా మేడారం జాతరకు వచ్చే అవకాశం ఉందని ఆమె చెప్పారు.

# బదిలీల పర్వం

- పీఆర్ లో 105, ఎక్సైజ్ శాఖలో 16 మంది అధికారుల బదిలీ
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురికి స్థాన చలనం

**అక్షర దర్బార్, వరంగల్:** త్వరలో పార్లమెంటు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో బదిలీల పర్వం కొనసాగు తోంది. శనివారం 32 మంది అడిషనల్ కలెక్టర్లతో పాటు పెద్ద ఎత్తున తహసీల్దార్లను బదిలీ చేసిన ప్రభుత్వం ఆదివారం పెద్ద ఎత్తున ఎంపీడీవోలను బదిలీ చేసింది. తాజాగా సోమవారం పంచాయతీ రాజ్ శాఖలో 105 మంది అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వీరిలో జిల్లా పరిషత్ సీఈవోలు, డిప్యూటీ సీఈవోలు, డీఆర్డీవోలు, అడిషనల్ డీఆర్డీవోలు, డీపీవోలు తదితరులు ఉన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు జెడ్పి సీఈవోలు, డిప్యూటీ సీఈవోలు, డీఆర్డీవోలు, అడిషనల్ డీఆర్డీవోలు, డీపీవోలకు స్థానచ లనం కలిగింది. హను మకొండ జడ్పీ సీఈవో గావిద్యుల్లత, ములుగు జడ్పి సీఈవోగా ఎస్ వెంకటేశ్వరరావు, ము లుగు డీఆర్డీవోగా ఏ శ్రీనివాస్ కుమార్, జయశంకర్ భూపాల పల్లి జిల్లా డీఆర్డీవోగా పి నరేష్, మహబూబా బాద్ జిల్లా డీఆర్డీవోగా డి పురుషోత్తం, వరంగల్ డీఆర్డీవోగా జే కౌసల్య దేవి, వరంగల్ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా టి ప్రవీణ్ కుమార్, భూపాలపల్లి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా సాహితి మిత్ర, ములుగు అడిషనల్ డీఆర్డీవోగా స్టీవెన్ నెల్, భూపాలపల్లి అడిషనల్ డీఆర్డీవోగా వసుమతి, హనుమకొండ జిల్లా పంచాయతీ అధికారిగా లక్ష్మీ రమాకాంత్, ములుగు డీపీవోగా వనం జగదీశ్వర్, జనగామ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా సరిత, భూపాలపల్లి డీపీవోగా వి నారాయణ రావు నియమితుల య్యారు. వరంగల్ డీఆర్డీవోగా పనిచేసిన ఎం సంపత్ రావు జగిత్యాల జిల్లా డీఆర్డీవోగా బదిలీ అయ్యారు.

**ఎక్సైజ్ శాఖలో...**

ఎక్సైజ్ శాఖలో ప్రభుత్వం ఇద్దరు డిప్యూటీ కమిషనర్లతో పాటు 14 మంది ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారు(డీపీఈవో)లను సోమవారం బదిలీ చేసింది. రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్ కరీంనగర్, నిజామాబాద్ డిప్యూటీ కమిష నర్ దశరథ రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ గా బదిలీ అయ్యారు. రాష్ట్రంలో బదిలీ అయిన 14 మంది డీపీ ఈవోల్లో జనగామ వరంగల్ జిల్లాల డీపీఈవోలు ఉన్నారు. వరంగల్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారిగా పనిచేసిన లక్ష్మణ్ నాయక్ సూర్యాపేట, జనగామ జిల్లా ఎక్సైజ్ జిల్లా అధికారిగా పనిచేసిన కృష్ణప్రియ శంషాబాద్ డీపీఈవోగా నియమితులయ్యారు.

# అంకితభావంతో పనిచేయాలి

- అధికారులతో ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్
- మేడారం జాతర నిర్వహణపై శిక్షణ కార్యక్రమం

**అక్షర దర్బార్, ములుగు:** మేడారం మహా జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిబద్ధత, అంకితభావంతో పనిచేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ అన్నారు. సోమవారం ములుగు కేంద్రంలోని లీల గార్డెన్స్ లో జాతర విధులకు కేటాయించబడిన సెక్టోరల్ అధికారులు, సిబ్బందికి మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ మాట్లాడుతూ.. అధికా రులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సమన్వ యంతో పని చేసి మహా జాతరను విజయవంతం చేయాలన్నారు. జంపన్నవాగు వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతర పరిసరాల్లో భక్తులకు అర్థమ య్యేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ 24 గంటలు చేయాలన్నారు. దుర్వాసన రాకుండా ఎప్పటికప్పుడు గల్ఫర్ తో శుభ్రం చేస్తుండాలన్నారు. జాతర చుట్టూ 5 కి.మీ. పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయాలని, పారిశు ధ్యాన్ని పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పారిశుధ్య సిబ్బందికి యూనిఫాం, గ్లౌజ్, మాస్కులు ఇవ్వాలన్నారు. అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య పరంగా మందులు అందుబాటులో పెట్టుకొని సర్వం సన్నద్ధంగా ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆలయ అలంకరణ, లైటింగ్, పరిస రాలు గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం జాతర నిర్వ హించాలని అన్నారు. శాఖల వారీగా సెక్టార్లను విభజించి, సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులు అప్పజెప్పాలన్నారు. ప్లాస్టిక్ నిషేధాన్ని ఖచ్చితంగా అమలుచేయాలని అన్నారు. జాతరలో పేపర్, క్లాత్, జూట్ సంచులను వాడాలన్నారు. మహా జాతర ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా జరుపుకోవాలనే సందేశం ప్రతి ఒక్కరికీ తెలియాలి. గద్దెల వద్ద విధులు నిర్వర్తించే వారు సహనం కోల్పోకుండా భక్తులకు సేవాలందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, వేణు గోపాల్, సెక్టోరల్ అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అంకిత్, హాజరైన సిబ్బంది

# సీపీని కలిసిన నూతన ఇన్ స్పెక్టర్లు

**అక్షర దర్బార్, వరంగల్ :** నూతనంగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ అధికారులు సీపీ అంబర్ కిషోర్ ఝూను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సుబేదారి, మడికొండ, మామూనూర్, ఏనుమాముల పోలీస్ స్టేషన్ల ఇన్ స్పెక్టర్లు వాసుదేవ రావు, ప్రతాప్, రవికుమార్, కిషన్, శాయంపేట, నర్సంపేట రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు రంజిత్, శ్రీనివాస్ తో పాటు టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్లు వేణు, వెంకటేశ్వర్లు సీపీని కలిసి పుష్పాగుచ్ఛాలు అందజేశారు.